




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

బుధవారం 28 జనవరి 2026 పేజీలు 11


# మోగిన ఎన్నికల నగారా



| రంగారెడ్డి జిల్లాలో.. చైర్మన్ రిజర్వేషన్లు | |
|---|---|
| మండలం | చైర్మన్ రిజర్వ్ |
| ఆమనగల్లు | జనరల్ |
| చేవెళ్ల | జనరల్ |
| ఇబ్రహీంపట్నం | జనరల్ |
| మొయినాబాద్ | ఎస్సీ(జనరల్) |
| షాద్‌నగర్ | బీసీ(జనరల్) |
| శంకర్‌పల్లి | జనరల్ |

- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ
- ఫిబవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు
- ఫిబ్రవరి 16న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక
- ఉమ్మడి జిల్లాలో 294 వార్డులు 403,118 మంది ఓటర్లు
- జిల్లాలో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

| వికారాబాద్ జిల్లాలో చైర్మన్ రిజర్వేషన్లు | |
|---|---|
| వికారాబాద్ | ఎస్సీ(మహిళ) |
| తాండూరు | బీసీ(జనరల్) |
| పరిగి | (బీసీ(మహిళ) |
| కొడంగల్ జనరల్ | |

| మేడ్చల్ జిల్లాలో చైర్మన్ రిజర్వేషన్లు | |
|---|---|
| ఎల్లంపేట | ఎస్టీ(మహిళ) |
| అలియాబాద్ | జనరల్(మహిళ) |
| మూడు చింతలపల్లి | జనరల్ |

### మున్సిపల్ ఎన్నికల ముఖ్య తేదీలివే..

జనవరి 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
జనవరి 30తో ముగియనున్న నామినేషన్ల స్వీకరణ గడువు
జనవరి 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన
ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణకు తుదిగడువు
ఫిబ్రవరి 11న పోలింగ్
రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు
ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు
ఫిబ్రవరి 16న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక

**రంగారెడ్డి, మేజర్ న్యూస్/వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనవరి 27) :** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. దీంతో ఉమ్మడి జిల్లాలో 13 మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇటీవలే ఆయా మున్సిపాలిటీల్లో ఓటర్ల జాబితా వార్డుల్లో సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లు ప్రకటించడంతో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మంగళవారం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది.

**నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ..**

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలోని 294 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇందు కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 671 పోలింగ్ కేంద్రాల్లో 403,118 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 28వ తేది (బుధవారం) ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేది సాయంత్రం 5 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితా విడుదల చేస్తారు.

**ఫిబ్రవరి1న పోలింగ్..**

మున్సిపల్ ఎన్నికల్లోఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 16న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక జరగనుంది.

**రంగారెడ్డి జిల్లాలో సిబ్బంది ఏర్పాటు..**

ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని

మిగతా 3లో

## మున్సిపల్ ఎన్నికలకు మోగిన నగారా

**మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లోకి**

- జనవరి 27 సాయంత్రం నుంచే ప్రవర్తన నియమావళి అమలు
- అలియాబాద్, మూడుచింతల పల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు
- జనవరి 28 నుంచి నామినేషన్ల స్వీకరణ
- ఫిబ్రవరి 11న పోలింగ్.. 13న ఓట్ల లెక్కింపు: జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

3లో



## పల్లె దవాఖనాల్లో..

# 12 రకాల వైద్య సేవలు

జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి

3లో



## ఆభరణాలకు ఆశపడి హంతం చేశారు

- వీడిన అడవిలో మహిళ మర్డర్ మిస్టరీ
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ నర్సింగ్ యాదయ్య
- ఇద్దరు నిందితులు రిమాండుకు తరలింపు

7లో



# ఊరెళ్ల వార్డులో బీఆర్ఎస్, బీజేపీలకు షాక్

## -వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో 100మంది కాంగ్రెస్‌లో చేరిక



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 27) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల వార్డులో బీఆర్ఎస్, బీజేపీలకు భారీ షాక్ తగిలింది. చేవెళ్ల మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ నాయకులు జోరు పెంచారు. మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల వార్డుకు చెందిన బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ గని, మాజీ వార్డు సభ్యులు షాన్, నాయకులు జహంగీర్, మహ్మద్ పాషా, హైమద్, షబ్బీర్, ముస్తాఫా, హాఫీజ్, హరికృష్ణ, చోటు, సల్మాన్ మరో 100 మంది మాజీ వైఎస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేవెళ్ల మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ పీఠాన్ని కైవసం చేసుకునేలా అన్ని వార్డుల్లో ప్రచార జోరు పెంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు. కాంగ్రెస్‌తోనే బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతోనే పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సోసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం,కుంచం కుమార్ మున్సిపాల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎండి జహంగీర్, నాయకులు గాంధీ, రాజు, మంగలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పద్మారంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజా



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:27): మండల పరిధిలోని పద్మా రం లో ఇందిరమ్మ ఇళ్ల కు ఆదివారం నాడు ఉదయం స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు భూమి పూజా చేశారు. గ్రామంలో నీ చెన్నిగారి లక్ష్మి కి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిందని లబ్ధిదారు లక్ష్మి, భారత్ తెలిపారు. అమే మాట్లాడుతూ ఈ రోజు ఉదయం నా ఇంటికి ముగ్గు పోయడం జరిగిందని అమే తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అని ఆమె తెలిపారు.

## ఎమ్మెల్యేతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 27): గ్రామపంచాయతి ఎన్నికలలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయ దుందుభి మ్రోగించిన శుభసందర్భంతో పాటు రాబోవు మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తనతో పాటు తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, విజేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి శ్రీవారిని దర్శించుకొని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండేలా అనుగ్రహించాలని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## పార్టీ కోసం పనిచేసే వారికి గ్రామస్థాయి కమిటీలలో అవకాశం కల్పించాలి : మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 27) కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయిలో పనిచేసే ప్రతి కార్యకర్తకు కమిటీలలో అవకాశాలు కల్పించాలని మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ అన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని, గ్రామ స్థాయి కమిటీలతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిబద్ధతగా,నిరంతరం పనిచేసే కార్యకర్తలనే గ్రామస్థాయి కమిటీల్లో నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారికి ఘన సన్మానం

- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా పురస్కార పత్రం అందుకున్న ఎంపీడీవో బాలశంకర్
- ఏపీవో వీరాంజనేయులు




మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 27) : మండలంలో ప్రజలకు అందించిన సేవలు గుర్తించి గణతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా ఉత్తమ ఎంపీడీవోగా పురస్కార ప్రశంస పత్రం అందుకున్న ఎంపీడీవో బాలశంకర్ ను మంగళవారం ఏపీవో వీరాంజనేయులు ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ..మండలంలోని ప్రజలకు అందించిన సేవల్ని గుర్తించి జిల్లా కలెక్టరు నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మండలంలోని అన్ని శాఖల సహకారంతోనే ఈ ప్రశంస పత్రం అందుకున్నాని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏలు స్వామి, కోటేశ్వర్, యాదయ్య, మహేష్, సీఓలు రహమాత్, పీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 27): మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన కడారి ముత్యాలు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న నర్సాయపల్లి 5వ వార్డుసభ్యులు బొజ్జ రాజవర్ధన్‌రెడ్డి, 7వ వార్డుసభ్యులు కడారి రమేష్‌యాదవ్‌లు స్థానికులతో కలిసి ముత్యాలు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులకు కడారి రమేష్‌యాదవ్ 2500 రూపాయలు, రాజవర్ధన్‌రెడ్డి 2500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో గ్రామస్థులు చిక్కుడు వెంకటయ్య, కడారి యాదయ్య, కడారి దేవుని యాదయ్య, బైకని శేఖర్ తదితరులు ఉన్నారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- అత్యవసర సమయంలో 112 నంబర్‌కు సమాచారం అందించాలి
- కందుకూరు ఎస్‌హెచ్‌వో కె.సీతారాం
- విద్యార్థినులకు అవగాహన కల్పించిన పోలీసులు



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 27): విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కందుకూరు ఎస్‌హెచ్‌వో కె.సీతారాం తెలిపారు. విజిబుల్ అండ్ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మంగళవారం మండలంలోని గూడూరు గేట్ వద్ద తెలంగాణ సాంఘీక బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డయల్ 112 కు సమాచారం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మహిళలకు సంబంధించిన నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళల పట్ల పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు సీఐ సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నర్సప్పగూడ ఉపసర్పంచ్‌కు కార్మిక సంక్షేమసఘం రాష్ట్ర నేత సత్కారం



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 27): నందిగామ మండలం నర్సప్పగూడ ఉపసర్పంచ్ అప్పల సిద్దయ్యను మంగళవారం కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో, గ్రామా భివృద్ధి విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండ గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ప్రజలతో కలిసి సమిష్టిగా కృషిచేసి నర్సప్పగూడను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తనను సత్కరించి గ్రామాభివృద్ధికి సూచనలిచ్చిన కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్‌కు ఉపసర్పంచ్ అప్పల సిద్దయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ సురేష్‌కు సన్మానం



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జనవరి 27): 2019 నుండి 2024 వరకు పలు అభివృద్ధి కార్యక్ర మాలు పూర్తి చేసి మండల జిల్లా జాతీయ ఉత్తమ అవార్డుగ్రామానికి తీసుకువచ్చిన సందర్భంగా మంగళవారం మాజీ సర్పంచ్ సురేష్‌కు సిరిగిరిపురం గ్రామ ప్రజలు యువత సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మోగిన ఎన్నికల నగారా

| వికారాబాద్ జిల్లాలోని మున్సిపాలిటీలు, వార్డులు ఓటర్లు ఇలా.. | | | | | |
|---|---|---|---|---|---|
| మున్సిపాలిటీలు | వార్డులు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
| వికారాబాద్ | 34 | 28,701 | 29,285 | 27 | 58,013 |
| తాండూరు | 36 | 37,499 | 39,525 | 05 | 77,029 |
| పరిగి | 18 | 837 | 13785 | 0 | 14,622 |
| కొడంగల్ | 12 | 5,610 | 5955 | 0 | 11,565 |
| మొత్తం | 100 | 72,647 | 88,550 | 32 | 1,61,229 |

| రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటీలు, వార్డులు ఓటర్లు ఇలా.. | | | | | |
|---|---|---|---|---|---|
| మున్సిపాలిటీలు | వార్డులు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
| ఆమనగల్లు | 15 | 8,475 | 8,509 | 0 | 16,984 |
| ఇబ్రహీంపట్నం | 24 | 12,741 | 13,252 | 0 | 25,993 |
| షాద్‌నగర్ | 28 | 26,679 | 26,723 | 1 | 53,403 |
| శంకర్‌పల్లి | 15 | 10,551 | 10,850 | 0 | 21,401 |
| చేవెళ్ల | 18 | 12,579 | 12,791 | 1 | 25,371 |
| మొయినాబాద్ | 26 | 16,453 | 16,417 | 1 | 32,871 |
| మొత్తం | 126 | 87,478 | 88,542 | 03 | 1,76,023 |

| రంగారెడ్డి జిల్లా పోలింగ్ స్టేషన్ల వివరాలు | |
|---|---|
| ఆమనగల్లు | 30 |
| చేవెళ్ల | 37 |
| ఇబ్రహీంపట్నం | 48 |
| మొయినాబాద్ | 52 |
| షాద్‌నగర్ | 76 |
| శంకర్‌పల్లి | 31 |
| మొత్తం | 274 |
| **వికారాబాద్ జిల్లా పోలింగ్ స్టేషన్ల వివరాలు** | |
| వికారాబాద్ | 28 |
| తాండూరు | 34 |
| పరిగి | 12 |
| కొడంగల్ | 25 |
| మొత్తం | 261 |
| **మేడ్చల్ జిల్లా పోలింగ్ స్టేషన్ల వివరాలు** | |
| ఎల్లంపేట | 48 |
| అలియాబాద్ | 40 |
| మూడు చింతలపల్లి | 48 |
| మొత్తం | 136 |



| మేడ్చల్ జిల్లాలోని మున్సిపాలిటీలు, వార్డులు ఓటర్లు ఇలా | | | | | |
|---|---|---|---|---|---|
| మున్సిపాలిటీ | వార్డులు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
| మూడుచింతలపల్లి | 24 | 11,430 | 11,401 | 0 | 22,831 |
| అలియాబాద్ | 20 | 10,336 | 10,115 | 03 | 20,454 |
| ఎల్లంపేట | 24 | 11,285 | 11,296 | 0 | 22,581 |
| మొత్తం | 68 | 33,051 | 32,812 | 03 | 65,866 |

**మొదటిపేజీ తరువాయి...**

నియమించారు. రంగారెడ్డి జిల్లాలో 23 మంది జోనల్ అధికారులు, 18 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, మరో 18 మంది స్థిర నిఘా బృందాలు, 63 మంది రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగింది. 1781మంది పోలింగ్ సిబ్బంది(30 శబూతం అదనపు సిబ్బందిని కలుపుకుని) నియమించారు. అలాగే 602 బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల స్టేషనరీ, సామాగ్రి ఎన్నికల ప్రక్రియ సిద్ధం చేశారు.

**నేటి నుంచి అమల్లోకి ఎన్నికల కోడ్..**

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) అమల్లోకి వచ్చింది. కోడ్ నిబంధనలను ఉల్లంఘించిన అధికారులు, వ్యక్తులు, సంస్థలు, పార్టీలపై సంబంధిత ఎన్నికల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్లు ఈ షెడ్యూల్‌ను గమనించి, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి కోరారు.

# మున్సిపల్ ఎన్నికలకు మోగిన నగారా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 27):** మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల సాధారణ ఎన్నికలు?2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో జనవరి 27, 2026 సాయంత్రం నుంచే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మంగళవారం తెలిపారు. జనవరి 28 నుంచి 30, 2026 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, జనవరి 31న నామినేషన్ల పరిశీలన (స్క్రూటిని) నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 3, 2026న మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉంటుందని, అదే రోజు తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించగా, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు జరుగుతుందని స్పష్టం చేశారు. వార్డు సభ్యుల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. శాంతిభద్రతలను కాపాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేయాలని, సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల పరిశీలకులకు అవసరమైన శిక్షణ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు.మూడు మున్సిపాలిటీల్లో 65,866 మంది ఓటర్లుమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మూడు మున్సిపాలిటీల్లో మొత్తం 68 వార్డులు ఉండగా, 65,866 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

★ మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో 24 వార్డులు ఉండగా 22,831 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 11,430 మంది, మహిళా ఓటర్లు 11,401 మంది ఉన్నారు.

★ అలియాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా మొత్తం 20,454 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 10,336 మంది, మహిళలు 10,115 మంది, ఇతరులు 3 మంది ఉన్నారు.

★ ఎల్లంపేట్ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉండగా 22,581 మంది ఓటర్లు ఉన్నారు.

ఇందులో పురుషులు 11,285 మంది, మహిళలు 11,296 మంది ఉన్నారు. ఈ మూడు మున్సిపాలిటీల్లో మొత్తం 136 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, 665 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు అధికారులు తెలిపారు. అవసరమైతే అదనపు సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు, అలాగే 2024 ఎస్ఈఈఈపీసీ సర్వే ఆధారంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.

# పల్లె దవాఖనాల్లో.. 12 రకాల వైద్య సేవలు

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ లిలితా దేవి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 27) :** పల్లె దవాఖానాల్లో 12 రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి తెలిపారు. మంగళశారం 158 పల్లె దవాఖాన వైద్యులతో డీఎంహెచ్‌వో కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశు సంక్షేమ కార్యక్రమాల్లో అసంక్రమిత వ్యాధులు, క్యాన్సర్ కేర్, వయో వృద్ధుల సేవలు, 12 వైద్య సేవల కార్యక్రమాలు పల్లె దవాఖాన పరిధిలోని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని దిశా నిర్దేశం చేశారు. సీపీసీహెచ్ ట్రైనింగ్‌లో ప్రతిభ చాటిన వైద్యులకు ప్రశంసా పత్రాలు, నిరంతర ఆన్‌లైన్ వైద్య సేవలు గ్రామాల్లో అందించేందుకు ఇంటర్నెట్ (డాంగుల్స, సిమ్‌కార్డ్సు) అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ షఫియోద్దీన్, జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ పాపారావు, పల్లె దవాఖాన ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్, డాక్టర్ రాకేష జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, డీపీవో అక్రమ్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, పోగ్రాం అధికారులు, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పాంబండ దేవస్థానం గిరి ప్రదక్షిణ రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 27):** కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ కోసం నూతనంగా రోడ్డు ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో కొంత మంది రైతుల వ్యవసాయ పోలాల మీదుగా భక్తులు గిరిప్రదక్షిణ చేసేవారు. రైతులు పంటలు సాగు చేస్తుండటంతో రైతులకు పంట నష్టపోకుండా భక్తులకు ఇబ్బందులు లేకుండా స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే పాంబండ దేవాలయం చుట్టూ నూతనంగా రోడ్డు పనుల్ని చేపట్టారు. ఈ రోడ్డు పనులను మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఫిబ్రవరి 1న జరగనున్న గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల నాయకులు ఆర్. వెంకట్, బాలకృష్ణ, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న తుంగతుర్తి రవి



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 27):** జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లిలోని విష్ణుపురి కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి 18వ వార్షిక బ్రహ్మోత్సవా లను నిర్వాహకులు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. జనవరి25 నుండి 27 జనవరి వరకు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో విష్ణుపురి కాలనీతో పాటు లేక్ వ్యూ కాలనీ,హ్యాపీ హోమ్స్,ఆర్టీసీ కాలనీ,సాయి ఐశ్వర్య కాలనీ,సత్యనారాయణపురం కాలనీ,సాయి ప్రియ కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వి.ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ 2007 సంవత్సరం నుండి భక్తుల సహకారంతో జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతి యేటా అన్నదానం నిర్వహిస్తున్న కృష్ణ మూర్తికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజల ఐక్యతకు,ఆధ్యాత్మిక భావనకు ప్రతీకగా ఈ బ్రహ్మోత్సవాలు నిలుస్తున్నాయని అన్నారు. ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణలో రామ్‌గోపాల్‌రావు, అమర్,యాదగిరి,రవి,బి.బాబురావు,నాగేశ్వర్ రావు, దాసు, శ్రీశైలం,సతీష్,రమేష్,సాయిరెడ్డి,అనిల్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీవోను సన్మానించిన సర్పంచులు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 27):** కుల్కచర్ల మండలంలో ప్రజలకు అందించిన సేవలు గుర్తించి గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఉత్తమ ఎంపీడీవో గా పురస్కార ప్రశంస పత్రం అందుకున్న కుల్కచర్ల మండల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ను మంగళవారం మండలంలో వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ... ప్రజలకు అందిస్తున్న సేవల్ని గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కార ప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దీంతో మరింత బాధ్యత పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చంద్రభూపాల్, నర్సింలు యాదవ్, వెంకటయ్య, రవీందర్ నాయక్, శ్రీనివాస్, రాజు, పృథ్వీ, హనుమంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల సుందరీకరణతో పచ్చదనం

▶▶ నాణ్యతకు పూర్తి ప్రాధాన్యత ఇవ్వాలి ▶▶ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 27):చెరువుల సుందరీకరణతో చుట్టూ పచ్చదనం నెలకొని, ఆ ప్రాంత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు స్వచ్ఛమైన గాలి లభిస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని చెరువుల సుందరీకరణ పనులపై మంగళవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి క్యాంప్ కార్యాలయంలో హెచ్ఎండిఏ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ. సుందరీ కరణ పనులు చేపట్టే ముందు చెరువుల్లోకి విలీనం అవుతున్న మురుగునీటిని డైవర్ట్ చేసి, ఆ తర్వాత పనులు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ముఖ్యంగా చందనం చెరువు, పెద్ద చెరువు, జల్ పల్లి పెద్ద చెరువు, రావిర్యాల చెరువుల సుందరీకరణ పనుల కోసం హెచ్ఎండిఏ నిధుల నుండి ఒక్కో చెరువుకు రూ.3 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. పనులు చేపట్టే ప్రాంతాల్లో నాణ్యతకు పూర్తి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జల్ పల్లి మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్ జల్ పల్లి పెద్ద చెరువు సుందరీకరణ పనులలో భాగంగా వాదియే ముస్తఫాలో గల స్మశానవాటికకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు ఏఈ వంశీ, వర్క్ ఇన్స్పెక్టర్ జనార్ధన్, హెచ్ఎండిఏ అధికారులు, జల్ పల్లి మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి సహకారంతో.. హైస్కూల్ భవనస్లాబ్ నిర్మాణానికి శ్రీకారం



నందిగామ, మేజర్న్యూస్ (జనవరి 27): నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి షాద్నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి ప్రత్యేక చొరవచూపి ప్రభుత్వం ద్వారా 2కోట్ల రూపాయల నిధులు మంజూరుచేయించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సహకారంతో పాఠశాల భవన స్లాబ్ నిర్మాణపనులకు మంగళవారం నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిధిలావస్థకు చేరిన జడ్పిహెచ్ఎస్ భవన నిర్మాణానికి ఏ ఎమ్మెల్యే, ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరుచేయించడంతో పాటు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని సంబంధితశాఖల అధికారులకు ఆదేశించినట్లు వివరించారు. యేండ్ల కాలంగా పాఠశాల అభివృద్ధి గురించి ఎవరు పట్టించుకోకున్నా ప్రత్యేక చొరవచూపి నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లికి పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్సి డైరెక్టర్ నర్సింహులు, ఉపసర్పంచ్ వెంకటేష్గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు, మాజీ ఎంపిటిసి కుమార్గౌడ్, కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు పిట్టల రాములు, నాయకులు జంగయ్యగౌడ్, అగ్గి జంగయ్యగౌడ్, రాఘవేందర్చారి, వార్డుసభ్యులు అగ్గి ప్రసాద్, అగ్గి మమతసూరి, ప్రవీణ్, లతశివ, సురేష్, నర్సింహులు, టైలర్ కృష్ణ, కిట్టు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలి



★సీఐటీయు ఆల్ హమాలీ జిల్లా కోశాధికారి జె.పెంటయ్య

కందుకూరు, మేజర్న్యూస్( జనవరి 27):రంగారెడ్డి జిల్లాలో హమాలీ కార్మికులుగా పని చేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయు ఆల్ హమాలీ జిల్లా కోశాధికారి జె.పెంటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశానికి పెంటయ్య,జిల్లా హమాలీ ఉపాధ్యక్షులు మల్లెపాక వీరయ్యలు పాల్గొని మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ తీసుకొచ్చిన నాలుగు లేబర్కోర్టులను వెంటనే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.హమాలీ కార్మికులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి రక్షణ లేదన్నారు. పని చేసేక్రమంలో మరణిస్తే కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. కార్మికుల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎన్నికలు వచ్చాయంటే కార్మికులపైన కపటప్రేమ చూపిస్తుందని,కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా చట్టాలను మార్చుకుందని, తమ నిర్ణయాలను వెంటనే వెనుకకు తీసుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 12 న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో హమాలీ కార్మికులు రమేష్, మొగులయ్య, అంజయ్య, లక్ష్మణ్, కృష్ణయ్య, రామచంద్రయ్య,లక్ష్మయ్య, పాల్గొన్నారు.

# మణికొండలో వాలీబాల్ టోర్నమెంట్



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 27): 77వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా మణికొండ బతుకమ్మ గ్రౌండ్లో వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు టీమ్లు పోటీల్లో పాల్గొనగా సాయి టీమ్ మొదటి ప్రైజ్ బంగారు పథకం సాధించగా, రెండవ ప్రైజ్ వెండి పథకం శ్రీకాంత్ టీమ్ సాధించారని ఠాకూర్ దీపక్ సింగ్ తెలిపారు.

# మదర్ థెరిస్సా అవార్డుకు ఎంపికైన అశ్వాల బాల్రాజ్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 27) : మండల కేంద్రానికి చెందిన అశ్వాల బాల్రాజ్ మదర్ థెరిస్సా అవార్డుకు ఎంపిక అయినట్లు వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు మధుకర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో బాల్రాజ్ విలేకరులతో మాట్లాడుతూ.. తాను మండలంలో వివిధ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవలందించినట్లు తెలిపారు. సామాజిక సేవా దృక్పథంతో చేసిన వివిధ సేవలను గుర్తించి మథర్ థెరిస్సా సేవా అవార్డుకు ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. వచ్చే నెలలో రవీంద్ర భారతిలో ఈ పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదుగా అందుకోనునట్లు తెలిపారు.

# శివగంగ జాతర ఏర్పాట్లపై సమీక్ష



మహేశ్వరం,మేజర్న్యూస్(జనవరి 27): మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి జాతరు ఏర్పాట్లపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శైజల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.భక్తులకు ఏలాంటి ఆసౌకర్యాలు కలగకుండా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎంపీవో రవీందర్రెడ్డి, శివగంగ ఆలయ కమిటి ఛైర్మన్ అల్లె కుమార్, రెవిన్యూ అధికారులు,విద్యుత్ అధికారి చక్రపాణి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 27) గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ సహకారంతో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో శృతిలయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆమనగల్లు కస్తూరిబా విద్యార్థినీలు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సుసిందరావు శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్ ఉపాధ్యాయినీలు ధనలక్ష్మి, వసంత, భవాని, నీరజ డాన్స్ మాస్టర్ రవికాంత్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## భాషాభివృద్ధి వలన విద్యార్థుల వికాసం

- ఘనంగా కోటపల్లి మండల 'రూప్-టీఎస్' 2026 క్యాలెండర్ ఆవిష్కరణ
- ఎంఈఓ చంద్రప్ప



**కోటపల్లి మేజర్ న్యూస్ (జనవరి 27):** కోటపల్లి మండల కేంద్రశీలో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ స్టేట్ మండల శాఖ 2026 నూతన క్యాలెండర్‌ను ఎంఈఓ చంద్రప్ప, ఎంపీడీవో హేమంత్ ల చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రప్ప మాట్లాడుతూ... విద్యార్థులలో భాషా నైపుణ్యాలను పెంచడం వలన వారు మరింత అభివృద్ధి సాధించగలరని పేర్కొన్నారు. జాతీయ భాష హిందీ, మాతృభాష తెలుగులో విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో భాషా ఉపాధ్యాయులు తీవ్రంగా కృషి చేస్తున్నారని, విద్యార్థులలో భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా సహ అధ్యక్షులు ఎర్రవల్లి రవి, జిల్లా సంయుక్త ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు కీలక పాత్ర పోషించారు. మండల అధ్యక్షురాలు ఫాతిమా బేగం, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కోశాధికారి నవీన్ రాజ్ కుమార్ నేతృత్వంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు వెంకటేశం, ఎన్.శ్రీనివాస్, ఎ.తిరుపతి, కోటపల్లి పాఠశాల ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, లక్ష్మణ్, మల్లేశం, మోహన్, అంజయ్య, తిరుమలయ్య, యాదవరెడ్డి, శివప్రసాద్, ఎల్లేష్ కుమార్,వెంకట నరసింహ రెడ్డి, శ్యామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే సామాన్యునికి సమాన హక్కులు : బాలగోని వెంకటేష్ గౌడ్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 27):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్‌లోని డాక్టర్ ప్రకాష్ రావు నగర్‌లో సోమవారం ఘన కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలగోని వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యుడికి కూడా సమాన హక్కులు లభిస్తున్నాయి. ప్రతి పౌరుడికి ఈ హక్కులు రక్షణ కల్పిస్తున్నాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యు.వెంకటేష్, ఉపాధ్యక్షుడు కే.సూర్యకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రావు, సహాయ కార్యదర్శి ఎస్.రఘు, తిరుపతయ్య, కాలనీ వాసులు, మహిళలు, యువకులు, ఇతర స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ తహిమీనా తహిమీనా

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 27):** జిల్లాలో రైతుల సౌకర్యార్థం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ తహిమీనా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నాఫెడ్ ఆధ్వర్యంలో మార్కెఫెడ్ ద్వారా ఏడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మార్క్ హెడ్ జిల్లా మేనేజర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా కొడంగల్, మర్పల్లి, తాండూర్, పరిగి , వికారాబాద్, దారూర్, పూడూరులలో గల పిఎపిఎస్, డిసిఎంఎస్ లు 7 కేంద్రాల ద్వారా కందులు కొనుగోలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన కందులకు క్వింటాలుకు 8 వేల రూపాయల కనీస మద్దతును చెల్లించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులు ఎవరు కూడా దళారుల ద్వారా మోసపోకూడదని జిల్లా మేనేజర్ ఈ సందర్భంగా సూచించారు..

## ఎల్లంపేట మున్సిపాలిటీ 22వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా నిశితారెడ్డి

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 27):** ప్రజల సమస్యల పరిష్కారానికి నిశితారెడ్డి నిరంతరం కృషి చేస్తారని, ఎల్లంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కట్టుబడి ఉందని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు.మంగళవారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని కొనాయిపల్లి గ్రామంలో పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మహిళా నాయకురాలు నిశితారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మల్లారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డుకు నిశితారెడ్డిని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నిలుపుతున్నట్లు ప్రకటించారు. కొనాయిపల్లి, మహేష్‌రెడ్డిపల్లి, నూతనకల్ గ్రామాల పరిధిలోని 22వ వార్డులో నిశితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొనాయిపల్లి టీఆర్ఎస్ అధ్యక్షులు గుంటి దీపక్, మాజీ సర్పంచ్ గుంటి శేఖర్, గుంటి కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. 22వ వార్డులో బీఆర్ఎస్ బలం మరింత పెరిగిందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామ మహిళలు తమ ప్రాంతానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే మల్లారెడ్డిని కోరారు. దీనిపై ఆయన వెంటనే మేడ్చల్ డిపో మేనేజర్‌కు ఫోన్‌లో మాట్లాడి, గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## క్షయ నిర్మూలనే లక్ష్యంగా స్వాస్థ్య నగర్ కార్యక్రమం

- టీబీ రహిత మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దడమే ధ్యేయం: డాక్టర్ జ్యోతి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 27) :** టీబీ రహిత మున్సిపాలిటీలను సృష్టించడమే తమ ప్రధాన లక్ష్యమని స్వాస్థ్య నగర్ ప్రాజెక్ట్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ జ్యోతి తెలిపారు. భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో జూలై 2024లో ప్రారంభమైన స్వాస్థ్య నగర్ కార్యక్రమం ద్వారా మేడ్చల్ మల్కాజ్?గిరి జిల్లాలోని పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం మున్సిపాలిటీలను క్షయ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. మంగళవారం పోచారం డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో ఉన్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్?లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ, డబ్ల్యూహెచ్?ఓ ఇండియా, యుఎస్?ఏఐడీ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి సంపూర్ణ నిర్మూలనకు సమిష్టిగా పనిచేస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధి ముందస్తు గుర్తింపు, నిర్ధారణ, చికిత్స ద్వారానే టీబీని పూర్తిగా నియంత్రించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పోచారం మున్సిపాలిటీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ మాట్లాడుతూ... క్షయ వ్యాధిపై సర్వే నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న స్వాస్థ్య నగర్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించడం ప్రజారోగ్యానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. క్షయ వ్యాధి వాతావరణంలో నిరంతరం వ్యాప్తి చెందుతూ, ముఖ్యంగా రోగనిరోధక శక్తి తగ్గిన వారిని ప్రభావితం చేస్తుందని వారు వివరించారు. తెలియకుండానే చాపకింద నీరులా వ్యాపించే ఈ వ్యాధిని రూపుమాపేందుకు స్వాస్థ్య నగర్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ముందుగా పోచారం మున్సిపాలిటీని క్షయ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ శిబిరం ద్వారా ఎక్స్‌రేలు, ట్రూ-నాట్ మాలిక్యులర్ పరీక్షలు, షుగర్, బీపీ వంటి పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా టీబీ వ్యాప్తి, మరణాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సారీస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గై మార్కర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కెల్లీ క్రినో, చీఫ్ సెక్రటరీ కెవిన్ డ్రియన్ విలాన్, డబ్ల్యూహెచ్?ఓ కన్సల్టెంట్ డాక్టర్ మహేష్, ఢిల్లీ నుంచి వచ్చిన నిది బన్ సార్ బృందం, ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ మనూ మాతృదేవత, టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డీఎంహెచ్ఓ డీఎంసీ ఎన్‌టీఈపీ డాక్టర్ మధురవాణి, డాక్టర్ చంద్రకళ, ఉమాగౌరీ, నారాపల్లి యూపీహెచ్సీ డాక్టర్ శోభన, అన్నోజిగూడ పల్లె దవాఖాన డాక్టర్ శ్యామ్, ఆశా వర్కర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

- బోడుప్పల్ సర్కిల్ ఉపకమిషనర్ శైలజ
- బీపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీలో సమీక్ష.



**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జనవరి 27 ):** ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి కేంద్రికరించినట్లు జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ ఉప కమిషనర్ శైలజ అన్నారు. ఈ మేరకుమంగళవారం సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ బీపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీలో అధికారులు, సిబ్బందితో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. ప్రధానంగా సీసీ రోడ్ల ఏర్పాటు, హైమాక్స్ లైట్లు, దోమల నివరాణ సమస్యల పై ఆరా తీశారు. మూసీ పరివాహిక ప్రాంతం కావడం తో ప్రతి రోజు ఫాంగింగ్ నిర్వంచేందుకు ప్రత్యేక చొరువ తీసుకుంటామని కమిషనర్ శైలజ స్పష్టం చేశారు. సీసీ రోడ్ల అభివృద్ధి, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ జహ్నవి, శానిటరి ఇన్స్ పేక్టర్ ప్రవీణ్, వర్క్ ఇన్స్పెక్టర్ లింగస్వామి, కాలనీ అధ్యక్షుడు మునికుంట్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రావు నాగిరెడ్డి, కోశాధికారి ప్రదీప్ గౌడ్, నాయకులు బల్లేపు చంద్రశేఖర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సుంకిరెడ్డి

▶▶ కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించుకున్న 143 మందికి పునః పరీక్షలు, కంటి అద్దాల పంపిణీ

▶▶ పేదల అభ్యున్నతికి ఐక్యత ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయి: ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 27): పేదల అభ్యున్నతికి ఐక్యతా ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో కంటి చూపు సమస్యలతో ఉన్న పేదల కొరకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 4 ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వందలాదిమందికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తిచేసి కంటి అద్దాలు పంపిణి చేసినట్లు తెలిపారు. మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో గత నెలలో శంకరా నేత్రాలయ వైద్యబృందం సహకారంతో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించుకున్నవారికి మంగళవారం పునః సమిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హాజరై కంటి శుక్లాల సర్జరీ పూర్తి చేసుకున్న143 మందితో నిర్వహించిన పునః సమీక్షను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఆపరేషన్ల అనంతరం కంటి ఆరోగ్య పరిస్థితి అడిగి వారిని తెలుసుకుని, వైద్యులు వారికి ఇస్తున్న సలహాలు సూచనలను,ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ కంటి పరిరక్షణ విషయంలో ఎలాంటి అజాగ్రత్త చేయరాదని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆపరేషన్లు చేయించుకున్న పేదలు మాట్లాడుతూ తమ పెద్ద కొడుకులా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి వేల రూపాయల ఖర్చుతో కూడిన కంటి శుక్లాల ఆపరేషన్లను సొంత డబ్బులు వెచ్చించి ఉచితంగా ఆపరేషన్లు చేయించినట్లు, ఆయన మేలును జీవితాంతం మరువబోమని పేర్కొన్నారు. అనంతరం సుంకిరెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్లు చేయించుకున్నవారికి ఈనెల 28న కూడ పునః సమీక్ష ప్రక్రియ ఉంటుదని తెలిపారు. పేదల కళ్లల్లో వెలుగులు నింపే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని, ఎల్లప్పుడు పేద ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడానికి ఐక్యత ఫౌండేషన్ సేవలు నిర్విరామంగా కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం చెన్నై శంకరా నేత్రాలయ వైద్య బృందం ఆపరేషన్లు పూర్తిచేసుకున్న వారికి కంటి పరిరక్షణకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సూధిని జైపాల్‌రెడ్డి, రచ్చ శ్రీరాములు, శ్రీపతి, శేఖర్, నాగిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనవారికి ప్రభుత్వ పథకాలు : చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 27) ః అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మున్సిపాలిటీకి చెందిన లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్‌లను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాపాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200యూనిట్ల ఉచిత కరెంటు, ఉచిత బస్సు, రూ.500 గ్యాస్, రేషన్ కార్డు, సన్నబియ్యం వంటి పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మున్సిపాల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి,



గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, ముత్తంగి రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు మద్దెల చింటు, పొట్ట ప్రశాంత్, నరేందర్‌గౌడ్, రవీందర్, ఖదీర్, ఎల్లయ్య, క్రిష్ణనాయక్, తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 27) బండ్లగూడ జాగిర్ సర్కిల్ డివిజన్ 121 పరిధిలోని కృష్ణారెడ్డి కాలనీలో నివసిస్తున్న సాజిద్ అలీ వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, పాపయ్య యాదవ్, మస్తాన్ అలీ, నవాజ్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్,స్వర్గలోక వాహనం విరాళంగా చేసిన సర్పంచ్ మునగపాటి నవీన్




మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి 27): గ్రామ పంచా యతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మా సొంత నిధులు పది లక్షల తో మా తండ్రి కీర్తిశేషులు మునగపాటి అంజయ్య జ్ఞాపకార్థం వాటర్ ట్యాంకర్ అంత్య క్రియలలో నిరు పేదలకు చేదోడుగా ఉండే విధంగా స్వర్గలోక వాహనం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచు జొరల రమేశ్ ,వార్డు సభ్యులు తింగ్లీకర్ బేబీ మక్కజీ ,పోల్కం సునీత మహేందర్ ,ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ ,మహమ్మద్ షేక్ ఆజం ,కాడమోని స్వాతి ప్రభాకర్ ,వత్తుల శాలిని సన్నీ, కాకి పరమేష్ ,దిద్దెల శ్రీశైలం , ఆకుల వీరిబాబు , సున్నం స్వప్నా కృష్ణ ,జాటోత్ రుకేష్ ,రెవెల్లె చంద్రమౌళి,మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం,శ్రీ శివగంగ ఆలయ చైర్మెన్ అల్లే కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి ,మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్ ,మాజీ పిఎసిఎస్ అంబయ్య యాదవ్ ,మాజీ ఎంపిటిసి సభ్యులు,పోతర్ల సుధర్శన్ యాదవ్ ,నాయకులు శ్రీ కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్ , ఓం సత్తార్, సుదీర్ గౌడ్, కాకి కుమార్ లు, ఆదిల్ అలీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణగంటి సుభాష్,దత్తు నాయక్, ఫరీద్ ,ఏపూరి రాజు,బంగారిగళ్ల లాజర్ ,మిద్దింటి యాదగిరి,అల్లే శ్రీశైలం, కాట్నం పర్వతాలు, ,జటావత్ హనుమత్ ,దుడ్డు కృష్ణ యాదవ్ ,మిద్దింటి బాలరాజ్ ,తెల్జీరి శ్రీశైలం ,గుర్రం భిక్షపతి,పూజారి శ్యామ్ ,పంచాయతి కార్యదర్శి ఎస్.సుజాత గ్రామ పెద్దలు ,పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ రూ. 5వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 27): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతికి చెందిన జఠావత్ కమ్లీ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 26న సాయంత్రం మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ మంగళవారం మైసిగండికి చేరుకొని కమ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబీకులను పరామర్శించి ఓదార్చి తన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ తులసిరామ్ నాయక్, మాజీ ఎంపిటిసి సక్రి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవినాయక్, మాజీ వార్డు సభ్యులు పత్తి నాయక్, నాయకులు శీను, శివ, మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

★డీఈ, ఏఈలకు కోరిన మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి



కందుకూరు,మేజర్‌న్యూస్(జనవరి 27):వ్యవసాయ భూముల రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కందుకూరు డీఈ గోపాలకృష్ణ,ఏఈ వేణుగోపాల్‌రెడ్డిలను రైతులు కోరారు. మంగళవారం మండలంలోని నేదునూరు మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ అధికారుల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా అక్బర్ జా,అల్లికాన్‌పల్లి, మన్నెగూడ,తండా ఆదిమైసమ్మ ప్రాంత రైతులకు కరెంట్ కోతల వలన తీవ్రంగా నష్టపోతున్నారని, పంటలు ఎండి పోకుండా ఉండాలంటే నిరంతరంగా విద్యుత్‌ను అందించాలని కోరారు. విద్యుత్ అధికారులు సానుకూలంగా స్పందించి రైతులు నష్టపోకుండా విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్లి శ్రీధర్,వార్డు సభ్యులు కళ్యాణ్‌కార్ వరుణ్, ఎనుముల ప్రవీణ్, రైతులు బత్క జంగయ్య,బద్దుల కుమార్, కంరచ్ల శ్రీశైలం, సాటు గోవర్ధన్, పణ్యమూర్తి పర్వతాలు, కన్నయ్యగారి రాములు, జంగయ్య, మల్లేష్, వెంకటేష్,శ్రీను దస్తగిరి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యంలో రానిస్తున్న ధన్నారం శ్రీనివాస్

★పద్య,గద్య,కవితలు రాస్తూ ప్రముఖుల ప్రశంసలు




కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 27): ఆధునిక కాలంలో చదవడంమే గొప్ప అనుకుంటే భాషలో పట్టు సాధిస్తూ తనదైన శైలిలో పద్య,గద్య, కవితా రచనలు చేస్తూ పలువురి ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్నారు. కందుకూరు మండలం లేమూరు గ్రామ సాధారణ కుటుంబానికి చెందిన ధన్నారం శ్రీనివాస్ సాహిత్యంలో రానిస్తూన్నారు. 'అంతిమ దైవ ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లాం' జీవిత విశేశాల కవితా పుస్తక సంపుటి ఆవిష్కరణ హైద్రాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించారు. కవి శ్రీనివాస్ రాసిన కవితను పుస్తకంలో అచ్చువేయడంతో పాటు కవిత వేదికపై చదవడంతో శ్రోతల మనస్సులను ఆనందపరుస్తూ వారి నుండి కరతాల ధ్వనులలో ఘనంగా సన్మానం అందుకున్నట్లు ఆయన తెలిపారు. తనకు విద్యాబుద్దలు నేర్పిన బాల్య గురువును మరొకసారి మదిలో తలిచారు. తనకు విద్యా బుద్దలు నేర్పిన గురువులకు ఋణపడి ఉంటానని పేర్కొన్నారు. తాను రాస్తున్న శతకం త్వరలో వెలువడుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటి ఎన్నో పద్యాలు, కవితలు రాసి పలు సందర్భాలలో సన్మానాలు పొందడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఏనుగు నర్సింహరెడ్డి, ఆచార్య కొలకలూరి ఇనాక్, నాలేశ్వరం, శంకరం, గిడుగు క్రాంతి కృష్ణ, సాధనాల వెంకటస్వామి నాయుడు,పాల్గొన్నారు.

## హెపైటిస్ బీ వ్యాక్సిన్ తీసుకున్న పిహెచ్‌సి సిబ్బంది



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(జనవరి 27):** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాను సారం పిహెచ్‌సిలో సిబ్బందికి హెపటైటిస్ వైరస్ కాలేయ సంబంధిత వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలో భాగంగా సిబ్బంది అందరి కీ హెపటైటిస్ – బీ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని పిహెచ్‌సి వైద్యాధికారి అమూల్య ప్రియదర్శిని తెలిపారు పి హెచ్ సి సిబ్బంది అందరూ వ్యాక్సిన్ తీసుకున్నారు. ఈ కార్యక్రమం పి హెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల లోపంతో శ్రీనివాస నగర్ ఇబ్బందులు

- డిప్యూటీ కమిషనర్‌కు కాంగ్రెస్ నేతల వినతి



**ఘట్‌కేసర్ రూరల్, మెజర్ న్యూస్ (జనవరి 27) :** ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడాలోని శ్రీనివాస నగర్ కాలనీలో మౌలిక వసతుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఇళ్ల నుంచి వెలువడే మురుగు నీరు రోడ్లపై ప్రవహించి మురికికుంటలుగా మారుతుండటంతో ప్రజారోగ్యంపై ముప్పు ఏర్పడుతోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సమస్యలపై పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఘట్‌కేసర్ ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే రాజేష్‌లు మంగళవారం డిప్యూటీ కమిషనర్ వాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. మురుగు నీటి నిల్వల వల్ల దోమలు విపరీతంగా పెరిగి కాలనీవాసులు అంటువ్యాధుల బారిన పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా కాలనీలో వీధి దీపాల సమస్య కూడా తీవ్రంగా ఉందని వారు పేర్కొన్నారు. పలు చోట్ల స్ట్రీట్ లైట్లు కాలిపోయి నెలలు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదని విమర్శించారు. వెంటనే డ్రైనేజీ పనులు చేపట్టి, కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు.

## 76589 12300 నంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపితే మేడారం జాతర వివరాలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి 27):** మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం తొలిసారిగా వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. భక్తులు 76589 12300 నంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపితే జాతరకు సంబంధించిన పూర్తి వివరాలు పొందవచ్చు. జాతర రూట్ మ్యాప్, ట్రాఫిక్ అప్‌డేట్స్, పార్కింగ్, వైద్య కేంద్రాలు, స్నానఘట్టాలు తదితర సమాచారం నేరుగా వాట్సాప్‌లో లభించనుంది. ఈ సేవలతో భక్తులకు మరింత సౌకర్యం కలగనుంది.

## దివ్యాంగులకు అండగా ప్రజా ప్రభుత్వం



**బొంరాస్‌పేట్, దుద్యాల్, మేజర్ న్యూస్ (జనవరి 27):** దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని కుదురుమల్ల సర్పంచ్ లాలప్ప అన్నారు. మంగళవారం దుద్యాల్ మండలంలోని కుదురుమల్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు సాయిలుకు స్కూటర్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అన్నీ వర్గాల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆభరణాలకు ఆశపడి హంతం చేశారు

- వీడిన అడవిలో మహిళ మర్డర్ మిస్టరీ
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ నర్సింగ్ యాదయ్య
- ఇద్దరు నిందితులు రిమాండుకు తరలింపు




మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

**పెద్దేముల్,మేజర్‌న్యూస్(జనవరి 27) :** హత్య స్థలంలో ఒక్క క్లూ కూడా లేని మర్డర్ కేసును తాండూరు పోలీసులు చేధించారు. హత్య కేసులో నిందితులను కటకటాల్లోకి పంపించారు. ఈనెల 24న పెద్దేముల్ మండలం రేగొండి అటవి ప్రాంతంలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు చేధించారు. మంగళవారం తాండూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నర్సింగ్ యాదయ్య రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దేముల్ ఎస్ఐ శంకర్ తో కలిసి కేసు వివరాలను వెల్లడించారు.యాలాల మండలం పగిడ్యాల గ్రామానికి చెందిన లొంకల బంబీయమ్మ అలియాస్ బందెమ్మ (54) తాండూరు ప్రాంతంలో లేబర్ కూలీగా పనిచేసేది. పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన మాల నర్సింలు(54), కర్ణాటక రాష్ట్రం బసవ కళ్యాణ్ ప్రాంతానికి చెందిన కిశోష్ షిండే (29)లు కూడా అడ్డా కూలీలుగా పనిచేసే వారు.కూలీగా పనిచేసే బందెమ్మపై ఒంటిపై ఉన్న కాళ్ల కడియాలు, పుస్తెల దండ, ముక్కు పుడక ఆబరాణాలపై మాల నర్సింలు, కిషోర్ షిండేల కన్నుపడింది. ఆమె నుంచి వాటిని సొంతం చేసుకోవడంలో భాగంగా ఆమెను హత్య చేసేందుకు నిర్ణయించుకున్నారు.ఇందులో భాగంగా ఈనెల 21న మాల నర్సింలు, కిషోర్ షిండేలు బందెమ్మను పెద్దేముల్ మండలంలో పని ఉందని చెప్పి వెంట తీసుక వెళ్లారు. మంబాపూర్ నుంచి రేగోండీ ఆటవిప్రాంతం వైపు తీసుకవెళ్లారు. అక్కడ నర్సింలు బందెమ్మ గొంతుపై పదునైన ఆయుధంతో దాడి చేశాడు. ఇందుకు కిషోర్ షిండే సహాకారం అందించాడు. ఆమె మృతి చెందిన తరువాత ఒంటిపై ఉన్న కాళ్ల కడియాలు, 2.4 గ్రాముల పుస్తెల దండ, ముక్కు పుడకతో పాటు మృతురాలి సెల్ ఫోన్ కూడా తీసుకుని వెళ్లిపోయారు. దొంగలించిన ఆభరణాలను శంకర్ పల్లిలో రూ. 49వేలకు అమ్ముకున్నారు. ఈనెల 24న రేగోండి అటవి ప్రాంతంలో బందెమ్మ మృతదేహం పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలం వద్ద పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతురాలి కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని డీఎస్పీ నర్సింగ్ యాదయ్య ఆదేశాలతో రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శంకర్ లు దర్యాప్తు ప్రారంభించారు.ఎలాంటి క్లూలు లేకపోవడంతో నిరాశ చెందకుండా ప్రయత్నం చేశారు. తాండూరు పట్టణంలో అడ్డా కూలీలు ఉండే ప్రాంతంలో సీసీ కెమెరాలను పరిశీలించగా నిందితులను గుర్తించారు. హంతకులు మృతురాలు బందెమ్మను ఆర్టీసీ బస్సులో మంబాపూర్ తీసుకెళ్లారని, అక్కడి నుంచి అటవీ ప్రాంతంలోకి తీసుకవెళ్లి హత్య చేసినట్లు నిర్ధారించారు. మంగళవారం తాండూరు పట్టణంలోని అడ్డా వద్దకు నిందితులు నర్సింలు, కిషోర్ షిండేలు వచ్చిన విషయం తెలుసుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య తెలిపారు. ప్రధాన నిందితుడు నర్సింలుపై 2021లో హత్య కేసు నమోదు కావడంతో జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. మరోవైపు కేసు చేధనలో చాకచక్యంగా పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ దస్త్రయ్య, మున్యయ్య, ప్రతాప్, కిష్టారెడ్డి, అంజద్, శివలతో పాటు ప్రైవేటు సిబ్బంది అంజిలకు అభినందించి రివార్డులను అందజేశారు.

# గీతా కార్మికులను ఆదుకోవాలి

- మర్పల్లి గౌడసంఘం డిమాండ్.
- ఉపాధిపై గొడిలి పెట్టా?
- జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తాం.



తహాశిల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న గౌడ సంఘం



ఈత చెట్లను తొలగించిన ధృశ్యం

**మర్పల్లి మేజర్‌న్యూస్ (జనవరి27)** గీత గీసి ఈత చెట్లకు కల్లు తీసి జీవనం గడుపుతున్న గీతా కార్మికుల జీవితాలు నేడు కొందరు బడా రైతులు రొడ్డు పాలు చేస్తూన్రానీ మర్పల్లి గౌడ సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మర్పల్లి మండల కేంద్ర ంలోని 134 ఆపార్టులోని భూమిలో 25 కు పైగా ఈత చైలను నగరానికి చెందిన ఓ బడా రైతురైపాకు పద్మావతి వెంకట్‌రెడ్డి అనే బడా రైతు ఆ భూ మిని కొనుగోలు చేసి రాత్రీకి రాత్రీ.ఏసిబినెంబర్‌టియస్34జే1107 అనే నెంబరు గల జేసిభి సాయంతో ఈత వనాన్ని ధ్వంసం చేశారనీ మర్పల్లి గౌడ సంఘం అధ్యక్షుడు నాయబ్‌గౌడ్,ప్రవీణ్‌గౌడ్, రమేశ్‌గౌడబలరాంగౌడ్, వీరేశ్‌గౌడ శ్రీనీవాసగౌడ్లు ఆవేధన వ్యక్తం చేశారు. మంగళవారము మర్పల్లి తహాశిల్దార్‌కు ఫిర్యాదు అందజేశారు,ఈత చెట్లను ధ్వంసం చేసినా వారిపై చట్టరీత్యా చర్య తీసుకుని,వాటి స్థానంలో మళ్ళి కొత్త మొక్కలు నాటించా లనీ వారు డిమాండ్ చేశారు.రోజు రోజుకు ఈత చెట్లు గొడ్డలి వేటుకు గురి కావడం తో ప్రభూత్వం కొత్త లైసెన్సులు ఇవ్వమనీ ఎచ్చరిస్తుంటే ఉన్న చెట్లను కొందరు బడా రైతులు రాత్రీ వేళలలో ధ్వంసం చేసి గీత కార్మికుల ఉపాధి పై గొడ్డలి వేటు వేయడం విచారకరమనీ వారు అన్నారు.ఈలాంటి వారిపై చట్టరీత్యా చర్యతీసుకుని కేసు నమో దు చేస్తే కొంత ఇతరులకు భయం కలిగి ఈత చెట్ల జోలికి వెళ్ళరని వారు డిమాండ్ చేశారు.ఆర్ .ఐ చేత విఛారణ చేసి చర్య తీసుకున్నట్లు తహాశిల్దార్ పురుశొత్తం పేర్కోన్నట్లు వారు తెలిపారు.

# విద్యార్థులకు పలకలు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి సంతోష్ కుమార్

**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(జనవరి 27):** గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పలకలు, ప్యాడ్లు, పెన్సిల్, పంపిణీ చేసిన దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బోయినీ వెంకటయ్య, ఉప సర్పంచ్ ఎర్ర నర్సింలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పంచాయతీ సెక్రటరీ స్వాతీ మాజీ సర్పంచ్ నర్సింలు , ఫీల్డ్ ఆఫీసర్ వెంకటప్ప,నరేష్, రమేష్, విష్ణు, ఈశ్వప్ప, నర్శిములు, రాములు, కిష్టప్ప, రఘుపతి, సైలు, బసప్ప, మదరప్ప, తదితరులు పాల్గొన్నారు.





# నాణ్యమైన విద్యుత్ సరఫరే ప్రజాబాట లక్ష్యం

## మేడ్చల్ జోన్ సీఈ కామేష్

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 27)ః ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థుల విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ జోన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ కామేష్ గ్రామంలో పర్యటించి స్థానిక పౌరులతో ముచ్చటించారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సంబంధిత సమస్యలను గ్రామస్తుల నుంచి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యుత్ స్తంభాలు, యాంత్రిక వసతులను సీఈ పరిశీలించారు. గ్రామంలో ఉన్న సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో త్రీఫేస్ పోల్మౌంటెడ్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, అలాగే సింగిల్ ఫేస్ లైన్లను త్రీఫేస్‌కు మార్చే పనులను చేపట్టాలని ఆదేశించారు. ఈ పనులను రాబోయే వేసవి కాలానికి ముందే పూర్తిచేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సర్కిల్ ఎస్ఈ కరుణాకర్ బాబు, మేడ్చల్ డీఈ జాన్ పోతురాజు, ఏడీఈ రాజమల్లేష్, మేడ్చల్ రూరల్ సెక్షన్ ఏఈ మౌలాలి తదితర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.అలాగే డబిల్‌పూర్ మాజీ సర్పంచ్ సంజీవరావు, మధుసూదన్, సల్ల వెంకటేష్, బావని వెంకటేష్, సాయి గౌడ్, అశోక్‌తో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.



# ఆర్అండ్‌బి రోడ్డుపై అడ్డగోలు వ్యవహారం

- ఇష్టారాజ్యంగా గుంతలు, స్థంబాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



జేపి దర్గా , దూసకల్ రోడ్డు జంక్షన్ వద్ద రోడ్డుపైనే వేసిన స్థంబాలు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 27): ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించే ఆర్అండ్‌బి రహదారులపై అనుమతులు లేకుండా ఎలాంటి పనులు చేసినా సంబందిత అధికారులు చర్యలకు ఉపక్ర మిస్తారు. కానీ ఇష్టం వచ్చినట్లు ప్రైవేటు వ్యక్తులు ఆర్అండ్‌బి రహదారులపై భారీగా గుంతలు తవ్వి విద్యుత్ స్థంభాలను పాతుకుంటూ పోతున్నా ఇక్కడ అడిగేవారే లేకుండా పోతున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం అల్వాల గ్రామం నుండి కొత్తూరు ఉమ్మడి మండలంలోని పోకర్ణా గ్రానైట్ పరిశ్రమకు విద్యుత్‌సరఫరా కోసం ప్రైవేటు వ్యక్తులు విద్యుత్‌లైన్ తీసుకెలుతున్నాడు. అయితే ఈ విద్యుత్‌లైన్ ఏర్పాటు చేయడానికి ఆర్అండ్‌బి రహదారిని వాడుకోవడ ం విడ్డూరకరమైన విషయం. ఆర్అండ్‌బి రహదారిపైనే ప్రజలకు ఎలాంటి అవసరం లేని ఈ విద్యుత్‌లైన్ ఏర్పాటుకు ఇష్టం వచ్చినట్లు గుంతలు తవ్వి స్థంభాలు పాతుకుంటూ పోతున్నారు. అక్కడక్కడా రైతులు ఎవరైనా వ్యతిరేఖిస్తే తమదై శైలిలో వారికి నచ్చుజెప్పి పని కానిచ్చేస్తున్నారు. కేశంపేట మండలం అల్వాల గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి తులవానిగడ్డ, ఎక్లాస్‌ఖాన్‌పేట, పోడగుట్ట తాండా. పోల్కోనిగుట్ట గ్రామ పంచాయితీ నుండి జేపి దర్గా రహదారి మీదుగా దూసకల్ గ్రామానికి వెల్లే ఆర్అండ్‌బి రహదారిపై తమ ఇష్టం వచ్చినట్లు స్థంబాలు పాతారు. ఆర్అండ్‌బి రహదారిపై ఇలాంటి అక్రమ పనులు జరుగుతున్నా పట్టించుకునే వారు లేకపోవడం శోచనీయం. ఇలా ఎవరుపడుతే వారు ఆర్అండ్‌బి రహదారిని ఇష్టం వచ్చినట్లు తమ స్వంత అవవసరాల కోసం కార్యకలాపాలు కొనసాగిస్తే పరిస్థితి



జె పి దర్గా ఎక్లాస్‌ఖాన్‌పేట ఆర్అండ్‌బి రహదారిలో వెలసిన స్థంబాలు

ఎలా ఉంటుందనే ప్రశ్నలు వెల్లడవుతున్నాయి. పరిశ్రమ యాజమాన్యం అనుకుంటే నిబందనల ప్రకారం ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్ ద్వారా తమ పరిధిలోనే సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ అలా చేయకుండా పక్క మండలం నుండి విద్యుత్‌సరఫరా పొందడం, అందుకు సంబందించిన విద్యుత్‌లైన్లను ఆర్అండ్‌బి రహదారిపై నుండి వస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు వెల్లడవుతున్నాయి.

### అనుమతులు లేవు, చర్యలు తీసుకుంటాం – ఆర్అండ్‌బి ఈఈ రవీంద్ర కుమార్

ఆర్అండ్‌బి రహదారిలో ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా స్థంబాలు పాతిన వ్యవహారంపై ఆర్అండ్‌బి అధికారి రవీంద్రకుమార్‌ను వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆర్అండ్‌బి రహదారిపై స్థంభాలు వేశారని ఇందుకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. సంబందిత వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ విషయమై షాద్‌నగర్ ట్రాన్స్‌కో డీఈకి సమాచారం అందించడం జరిగిందని వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# డిఎంహెచ్ఓ పాలీటివ్ కేర్ సెంటర్ తనిఖీ



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 27)ః జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి అనంతగిరిలోని పాలీటివ్ కేర్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అక్కడి సిబ్బందితో మాట్లాడుతూ పాలీటివ్ కేర్ సెంటర్ ను 24 గంటలు పని చేసే విధంగా చూడాలని సిబ్బంది షిఫ్టుల ప్రకారం విధులు నిర్వహించాలని, ఇక్కడికి వచ్చే రోగులకు అవుట్ పేషెంట్ సేవలే కాక ఇన్ పేషంట్ సేవలను కూడా అందించాలని అవసరమైన వారిని అడ్మిషన్ చేసుకుని సేవలు అందించాలని ఆదేశించారు. పాలియేటివ్ కేర్ సెంటర్లో అందుబాటులో ఉన్న పడకలను క్రమ పద్ధతిలో అమర్చుకొని రోగులకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు, స్టాఫ్ నర్స్ లు మరియు సిబ్బందికి 851 మందికి హెపటైటిస్ బి వాక్సినేషన్ చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పాటు డిప్యూటీ డెమో వి శ్రీనివాసులు, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యం, ఇన్ సిడి కోఆర్డినేటర్ జయరాములు పాల్గొన్నారు.

# సమ్మక్క, సారాలమ్మలకు ఎమ్మెల్యే వీర్లపల్లి పూజలు



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 27): షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మంగళవారం సమ్మక్క, సారాలమ్మలను దర్శించుకున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా అడవి బిడ్డల ఆరాధ్య దేవతలుగా కొలుస్తున్న సమ్మక్క, సారలక్కలకు ఆయన 76 కిలోల బెల్లంతో తులాభారం సమర్పించి మొక్కుబడులు తీర్చుకోవడం జరిగిందని వారు వివరించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి వెంట నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, నాయకులు లింగారెడ్డిగూడెం అశోక్, సీతారాం, నాని, తుపాకుల శేఖర్, నవీన్, అంజియాదవ్, దర్శన్, రాణాప్రతాప్, మహేందర్, శేఖర్ తదితరులు ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు.

# ఎంపిడిఓను సత్కరించిన సేవాలాల్‌సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతినాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 27):మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా ఉత్తమ సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ ఎంపిడిఓ అవార్డు దక్కించుకున్న కడ్తాల్ ఎంపిడిఓ సుజాతనాయక్‌ను మంగళవారం సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి, గాన్గుమర్లతాండ ఉపసర్పంచ్ జర్పుల లక్పతినాయక్ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి లక్పతినాయక్ ఎంపిడిఓను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్పతినాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలకు చేర్చడంలో ఎంపిడిఓ సుజాతనాయక్ ప్రత్యేక చొరవచూపుతున్నట్లు తెలిపారు. కడ్తాల్ మండల ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆమె కృషిని గుర్తించి ప్రభుత్వం ఉత్తమ ఎంపిడిఓగా ప్రకటించడం ఆనందంగా వున్నట్లు లక్పతినాయక్ వివరించారు. కాంగ్రెస్ అధ్యక్షులు బీచ్యనాయక్, నాయకులు జగన్ నాయక్, జరుపుల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# న్యూఢిల్లీలో ఒగ్గు కళాకారుల బృందం ప్రదర్శనలు



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 27): దేశ రాజధాని డిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో వికారాబాద్ జిల్లా ఒగ్గు కళాకారులు ప్రదర్శనలు నిర్వహించారు. కళాకారులు నిర్వహించిన ప్రదర్శనలను కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షేకావత్, సంగీత నాటక అకాడమీ ప్రోగ్రాం ఆఫీసర్ శిల్ప తిలకించారు. ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహిత డాక్టర్ ఒగ్గురవి తెలంగాణ ఒగ్గు కళాకారుల బృందాన్ని అభినందించారు. ఒగ్గురవి ఆధ్వర్యంలో 30 మంది కళాకారులు ప్రదర్శనల్లో పాల్గొని ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎదుట అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇలాంటి అవకాశం రావడం పట్ల ఒగ్గు కళాకారులు సంతోషం వ్యక్తం చేశారు. బొంరాస్‌పేట్ మండలంలోని నాందార్‌పూర్ సర్పంచ్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, మల్లికార్జున్ కళాకారులను అభినందించారు.

## ఉద్యోగాలు సాధించిన యువతకు సన్మానం

- ఎంబీబీఎస్ సీట్లు, క్రీడల్లో రాణించిన యువత
- సన్మానించిన సర్పంచ్, మాజీ సర్పంచ్, నాయకులు



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 27):** ప్రభుత్వ ఉద్యోగాలు, ఎంబీబీఎస్ సీట్లు, క్రీడల్లో రాణించిన యువతను సన్మానించారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కొడంగల్ మండలం పెద్దనందిగామ గ్రామానికి చెందిన ఆవుటి శశికుమార్ (సీబీఐ సబ్ఇన్స్పెక్టర్), పి.రాఘవేందర్ (గురుకుల ఉపాధ్యాయుడు), కె.విష్ణువర్ధన్‌రెడ్డి (పోస్ట్‌మాస్టర్), కె.ప్రవీణ్‌కుమార్ (హస్టల్ వార్డెన్), మౌనిక (వైద్య ఆరోగ్య శాఖ)తో పాటు ఆర్టిస్టు, జర్నలిస్టు, రైటర్, మోటివేటర్‌గా స్ఫూర్తిదాయకంగా నిలిచిన కొత్తపల్లి విశ్వనాథ్, వాలీబాల్, కబడ్డీ పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కె.శివప్రసాద్, కె.రాఘవేంద్ర, వ్రెస్లింగ్ చాంపియన్ షిప్‌లో సిహెచ్.అంకిత, సిహెచ్.అర్చన సత్తా చాటారు. వీ.గోవింద్, కొత్తపేట్ దీక్షిత్, రంగి దివ్యశ్రీ, గణేశ్‌నాయక్ ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. వీరిని గ్రామ సర్పంచ్ చెన్‌బసకుమార్, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులు గ్రామంలోని యుతకు ఆదర్శంగా నిలవాలని వారు కోరారు. పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించడంతో పాటు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న తపస్ సంఘం నాయకులు

**బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 27):** ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో నిర్వహించిన రిటైర్డ్ పెన్షనర్‌ల ధర్నాలో తపస్ సంఘం బొంరాస్‌పేట్ మండల నాయకులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఏవీఎన్.రెడ్డి, మల్క కొమరయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు. ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్‌ల పీఆర్‌సీ, కరువు భత్యాలు, పెండింగ్ బిల్లులు, రిటైర్డ్ పెన్షనర్‌ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, హనుమంతరావు తదితరులు మద్దతు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాపై చర్యలు

- ఎస్ఐ విఠల్ రెడ్డి
- అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**యాలాల్, మేజర్ న్యూస్(జనవరి 27):** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను యాలాల్ ఎస్ఐ విఠల్‌రెడ్డి పట్టుకున్నారు. మండలం పరిధిలోనీ బాణాపూర్ గ్రామంలో పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా మంగళవారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు యాలాల్ పోలీసులకు సమాచారం అందింది. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని దౌల్తాబాద్ మండలం దేవరఫస్లావాద్ గ్రామం డ్రైవర్ శ్రీనివాస్ ను విచారించారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను పోలీసస్టేషన్‌కు తరలించారు.

# సొమ్ము కేంద్రానిది..సోకు రాష్ట్ర ప్రభుత్వందా

- వీబీ జీ రామ్ జీ చట్టంతో గ్రామ స్వరాజ్యం ఏర్పాటుకు నాంది
- చట్టం మార్పుతో సర్పంచులు నేరుగా నిధులు
- మున్సిపల్ ఎన్నికల్లో అన్ని కౌన్సిలర్ వాడల్లో పోటీ
- చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- పాత తాండూరు–వీర్ శెట్టిపల్లి రోడ్డును బైక్ పై వెళ్లి పరిశీలించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





**తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 27):** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ చట్టం వలన గ్రామాల్లో గాంధీజీ కలలుగన్న 'గ్రామ స్వరాజ్యం' సాధ్యమైతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం వీరిశెట్టిపల్లి గ్రామంలో బిజెపి ఓ బి సి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బొప్పి శ్రీహరి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వికసిత భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ ((గ్రావిమీణ)), ఇది భారతదేశంలో గ్రామీణ ఉపాధి జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఒక కొత్త చట్టం/పథకం, ఇది ఎంజీఎంఆర్ఈజీఎస్ స్థానంలో వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకోరాబోతోంది, దీని కింద 100 రోజుల నుండి 125 రోజుల వరకు వేతన ఉపాధిని అందించడం, పేమెంట్ వేగవంతం చేయడం, గ్రామీణ మౌలిక సదుపాయాలు, జల సంరక్షణ వంటి వాటిపై దృష్టి పెట్టడం దీని ముఖ్య లక్ష్యాలు అని అన్నారు. వికసిత భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ) పథకం అని పేరు నామకరణం చేయడం జరిగింది అన్నారు. గ్రామీణ కుటుంబాలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి జీవనోపాధిని పెంచడం, గ్రామీణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉపాధి రోజులు 100 నుండి 125 రోజులకు పెంచబడతాయన్నారు. పని పూర్తయిన తర్వాత 15 రోజులకు బదులుగా ఒక వారంలోపు వేతన చెల్లింపు జరుగుతుంది అన్నారు. ఆలస్యమైతే పరిహారం ఉంటుందన్నారు. నీటి వనరుల సంరక్షణ, గ్రామిణ మౌలిక సదుపాయాలు, జీవనోపాధి మౌలిక సదుపాయాల పనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది మరియు లోక్‌సభలో ఆమోదించబడింది, అయితే ప్రతిపక్షాల నుండి వ్యతిరేకత ఉంది కొనసాగిస్తున్నారని వాటిలో తిప్పి కొట్టిందికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మవద్దని ప్రజలు గ్రహించాలన్నారు. జి రాంజీ పథకం ద్వారా రాబోతున్న కొత్త చట్టం తో ప్రజలకు లాభం చేకూరుతుందని నేరుగా వారి అకౌంట్లోనే డబ్బులు పడతాయని సూచించారు. అనంతరం వీరిశెట్టిపల్లి నుండి పాత తాండూర్ అంతర్గత రోడ్డును బైకుపై వెళ్లి పరిశీలించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ప్రతి వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థులు పోటీలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పటేల్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు యు.రమేష్ కుమార్, బాలేశ్వర్ గుప్తా, వీరిశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ టి.లక్ష్మి శ్రీహరి, ఉప సర్పంచ్ జర్నప్ప, వార్డు సభ్యులు చీమల అశ్విని, గుడిసె రేణుక, జి.శేఖర్, గ్రామ బిజెపి నాయకులు ఫిరంగి మల్లేష్, మాజీ సర్పంచ్ చీమల నరసింహులు, హరీష్,బి.శేఖర్ ,శ్రావణ్, శంకర్, పరశురాం, హనుమంతు, పాల పరుశురాం, చెంగోల్ విజయ్ కుమార్, సంజీవరెడ్డి, ఆంజనేయులు, చిరంజీవి, పందికొట్టే రాములు, యువకులు పాల్గొన్నారు.

# దుగ్గాపూర్‌లో ఘనంగా మైసమ్మ జాతర

- భవిష్యవాణి వినిపించిన ఏర్పులమ్మ
- పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు







**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 27):** మూడు సంవత్సరాలకు ఓ సారి జరిగే మైసమ్మ జాతరను దుగ్గాపూర్ గ్రామస్థులు మంగళవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు ... గ్రామాన్ని చల్లంగా చూడాలని ... గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ... వర్షాలు సమృద్ధిగా కురువాలని ... పాడి పంటలు అనుకూలంగా పండాలంటూ పెద్దేముల్ మండల దుగ్గాపూర్ గ్రామ ప్రజలు జాతరను ఘనంగా నిర్వహించారు. గడప గడపకు బోనాలతో తరలి వచ్చి మైసమ్మకు నైవేధ్యం సమర్పించి , మొక్కులు తీర్చుకున్నారు. కుల మతం బేదం లేకుండా పండుగల్లో పాల్గొన్నారు. మా గ్రామాన్ని చల్లంగా చుడాలని , పాడి పంటలు సమృద్ధిగా పండాలంటు మైసమ్మకు గ్రామస్థులు, రైతులు, వ్యాపారస్థులు మొక్కులు తీర్చుకున్నారు. పోతురాజు విన్యాసాలు, ఏర్పులమ్మ భవిష్యవాణీ ప్రత్యేక ఆకర్షణ నిలచింది. మూడు రోజుల ముందే గ్రామ శివారులో ఉన్న దేవతకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు చేశారు. ప్రతి మూడేళ్లకు ఓ సారి మైసమ్మకు జాతర తీయనున్నట్లు గ్రామ పెద్దలు తెలియచేశారు. దుగ్గాపూర్‌తో పాటు రుక్మాపూర్,మంబాపూర్, రుద్రారం, పెద్దేముల్, కొండాపూర్, మదనంతపూర్, చైతన్యనగర్‌తో పాటు వివిధ గ్రామాల ప్రజలు గ్రామ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రూప్–టీఎస్ నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరణ



**బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27):** రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ (రూప్–టీఎస్) నూతన సంవత్సరం క్యాలండర్‌ను మంగళవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఎంఈవో హరిలాల్, చౌదర్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ 2024లో జరిగిన భాషా పండితుల అప్‌గ్రేడేషన్ పండిత్ పరిషత్ చేసిన నిర్విరామ పోరాట ఫలితమే అన్నారు. దీంతో పదోన్నతుల అనంతరం భాషా ఉపాధ్యాయుల్లో నూతనోత్తేజం, ఆత్మస్థైర్యం పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాజ్ అహ్మద్, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సిములు, మహిళా అధ్యక్షురాలు రిజ్వానా బేగం, కోషాధికారి కృష్ణ, ఉపాధ్యాయులు బాల్‌రాజ్, వందన, అంజు, మధుబాయి, సుభాష్‌చంద్రబోస్, ప్రశాంత్‌కుమార్, కాశయ్య, నామ్యానాయక్, హరికాంత్, భవానీ, లక్ష్మీకాంత్‌రావజీ, రమేశ్, బాకారం మల్లయ్య, చంద్రశేఖర్, అనిల్‌కుమార్, గోపాల్, సుశీల, లక్ష్మణ్, స్రవంతి, రాజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

# చౌదరి గూడెంలో రెపరెపలాడి నా మువ్వన్నెల జండా..

## - ప్రజాస్వామ్య విలువలే దేశానికి పునాది - తహశీల్దార్ జగదీశ్వర్..



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:26): మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిపారు. మొదటగా తహశీల్దార్ కార్యాలయంలో జండా ఎగురవేశారు అనంతరంతహసీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించి ఇప్పటికీ 77 సంవత్సరాల కాలం అయిందని జగదీశ్వర్ తెలిపారు. దేశాన్ని సరైన దిశలో నడిపించేందుకు రాజ్యాంగం కల్పించిన ఘనత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగం రూపొందించడం జరిగింది అని ఆయన అన్నారు. ప్రతి పౌరుడికి హక్కులు కానీ స్వేచ్ఛ కల్పించే విధంగా భారత రాజ్యాంగం రచించ బడిందని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు.

--- గుబ్బం పల్లి లో సర్పంచ్ ఇరాని జంగయ్య గ్రామములో జండా ను ఎగురవేశారు. అనంతరం సర్పంచ్ జంగయ్య మాట్లాడుతూ మనం ఈ రోజు జరుపుకునే జాతీయ జెండా ఆవిష్కరణ సభలో ఆయన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుతున్నా మంటే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దయ వల్ల నే మనం జండా పండుగను జరుపుకోవడం జరుగుతుంది అని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని తయారు చేసిన మన మహానేత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దయ వల్ల నే మనం అందరం స్వేచ్ఛగా గాలి పిలుస్తున్నాం అని ఆయన అన్నారు. జిల్లేడు లో సర్పంచ్ బేక్కం మౌనిక శశిధర్ మువ్వెన్నెల జండా ఎగురవేశారు. పిర్జాపూర్లో సర్పంచ్ ఏర్రగొమ్ము నర్సింహులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామ ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. తుమ్మల పల్లి లో సర్పంచ్ సానసలిం అర్షధు పటేల్, నూతన పాలకవర్గం పాల్గొన్నారు. ఇంద్రా నగర్ లో సర్పంచ్ మహబూబ్ బీ, ఉపసర్పంచ్ చంద్ర శేఖర్, వార్డు సభ్యులు, లచంపేటలో సర్పంచ్ సునీత రాములు లు మువెన్నెల జండను ఎగుర వేశారు. రవిర్యాలా లో సర్పంచ్ ధీమా నిలయా ఉప సర్పంచ్ జంగయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గుబ్బం పల్లి లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్, తోటి ఉపాధ్యాయు లు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయాలని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఇరాని జంగయ్య హాజరైనారు. పాఠశాల అభివృద్ధికి మేము ఒక కమిటీని ఏర్పాటు చేసి పాఠశాలకు చెందిన ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధికి కొందరు దాతలు ముందుకు వచ్చి నట్టు సర్పంచ్ జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి పల్లి నర్సింహులు, జిల్లేళ్ల బిమయ్యా, సునీత రమేశ్, నీలమ్మ, బబ్లూ, సి కే శ్రీనివాస్, ఏలికటే కిష్టయ్య, సి కే శేకర్, సుబ్బులు, లింగని నర్సింహులు, కే. శ్రీనివాసరెడ్డి, శేంకరయ్య. చిన్నచెన్నయ్య, ఈ. గోపాల్, పి. వెంకటేశ్ ఆంజనేయులు, ఎస్. శంకరయ్య, జి. సురేందర్ రెడ్డి, జి. సంజీవ రెడ్డి, ప్రవీణ్, పులిమాద్ది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెం పంచాయతీ కార్యదర్శి జాతీయ జెండాపై ఇంత చిన్న చూపా...?

- సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ జండా ఎగురవేశారు
- కార్యదర్శి ఆనంద్ జండాకు సెలిట్ ఎందుకు చెయ్యలే
- ఈ కార్యదర్శి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోండి

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:26): చౌదరి గూడెం మండల కేంద్రము లో నీ గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ జండా ఎగురవేశారు. ఆసమయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనంద్ అక్కడనే ఉన్నా అతను ఎందుకు సెలీట్ చెయ్యాలనే ఆలోచన ఆయన నిర్వాకం ఎందుకు అని వివిధ గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏదిఏమైనా ఈ కార్యదర్శి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



# విద్యార్థులకు భగవద్గీత అందించిన సర్పంచ్



కందుకూరు, మేజర్న్యూస్(జనవరి 27):మండలంలోని బేగంపేట్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు భగవద్గీతను అందించారు. గణతంత్ర దినోత్సం పురస్కరించుకుని సర్పంచ్ జాపాల పూజా హరిబాబు విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ్ నగర్ నూతన కమిటీ ఎన్నిక

**గణతంత్ర దినోత్సవ వేడుకలో కాలనీవాసుల ఉత్సాహం**

ఉప్పల్, జనవరి 27 (సూర్య మేజర్ న్యూస్): ఆదర్శ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఉత్సా హంగా జరుపుకున్నారు.వేడుకల అనంతరం కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు సమావేశమై నూతన కమిటీ ఎన్నికపై చర్చలు జరిపారు. ఎన్నికల అధికారిగా పోరెడ్డి అంజిరెడ్డి వ్యవహ రిం చారు. ఈ సమావేశంలో చాడ రాజా రెడ్డి అధ్యక్షుడిగా, పల్లె నర్సింగ్ రావు ప్రధాన కార్యదర్శిగా, ఆకిటి బాల్ రెడ్డి, చింతల అంజయ్య ఉపాధ్యక్షులుగా, పసునూరి తిరుపతిరెడ్డి కోశాధికారిగా,



యాట వెంకటేష్, పాక సరస్వతి జాయింట్ సెక్రటరీలుగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే శ్రీ శివ సాయి మందిరం కోసం కూడా ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేశారు.

# ఫిబ్రవరి 23న ఓసీల చలో ఢిల్లీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వచ్చేనెల 23న జాతీయ ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సమస్యలపై మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాడిశెట్టి పశుపతి గుప్త లతో కలిసి జాతీయ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి మాట్లాడారు. ఓసీల సమస్యల పరిష్కారానికి జాతీయస్థాయిలో జాతీయ కమిషన్ ఏర్పాటు, ఉద్యోగాల్లో వయోపరిమితి సడలింపు, చిన్న సన్న కారు రైతుల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని అన్నారు. రైతు బీమా కున్న 59 ఏళ్ల వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, 50 శాతం లోపల ఉన్న రిజర్వేషన్లలో ఓసీలకు కూడా వాటా ఇవ్వాలని, ఓసీలకు చెందిన బ్యాక్లాగ్ పోస్టులను ఈడబ్ల్యూఎస్ వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ఉదయం 10 గంటల నుంచి ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో ఉన్న అగ్రకులాల ప్రజలంతా పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మహా ధర్నా పోస్టర్ నేతలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఓసి జేఏసీ నేతలు కోల్ పూరి రమేష్, వెంకవల్లి సోమయ్య గుప్తా, నాచం ప్రభాకర్ గుప్తా, గణేకుల రాంబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్లో దోమల సమస్యపై ప్రత్యేక దృష్టి

## సారించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

**- నాచారం: దోమల నివారణకు స్పెషల్ ఫాగింగ్ డ్రైవ్**



ఉప్పల్, జనవరి 27(సూర్య మేజర్ న్యూస్):నాచారం డివిజన్లో దోమల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం స్పెషల్ ఫాగింగ్ డ్రైవ్ నిర్వహించారు.డివిజన్లోని ప్రతి వీధి, ప్రతి ఇంటి వరకు దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఇందుకోసం మూడు పెద్ద ఫాగింగ్ మిషిన్లు, నాలుగు చిన్న మిషిన్లను వినియోగించి మూలమూలకు ఫాగింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విటల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, మార్కెట్ లక్ష్మణ్, రహీం భాయ్, బిలాల్తో పాటు ఎంటమాలజీ సూపర్వైజర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.దోమల కారణంగా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ




హయత్ నగర్, మేజర్ న్యూస్: నూతన సంవత్సర క్యాలెండర్ను ఎల్బీనగర్ డిసిపి అనురాధ మంగళవారం ఆవిష్కరించారు. డిసిపి ఆఫీస్ లో అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, ఏసిపి కృష్ణయ్య, చైతన్యపురి సిఐ సైదులుతో కలిసి సూర్య పత్రిక క్యాలెండర్ను విడుదల చేశారు.

## గట్టు మైసమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి

• వజ్రేష్ యాదవ్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 27):** ఘట్‌కేసర్ లోని గట్టు మైసమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, గ్రామ పెద్దలు, ఆలయ డైరెక్టర్లు ఐక్యతతో ముందుకు సాగాలని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.మంగళవారం ఘట్ కేసర్ లోని గట్టు మైసమ్మ దేవాలయం డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరుకాగా డైరెక్టర్లైన దేవేందర్, జంగారెడ్డి, నాగరాజు, హేమలత చేత దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ భక్తుల కోరిన కోరికలు తీర్చే గట్టు మైసమ్మ అమ్మవారి దేవాలయాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని, ఇందుకు వేముల మహేష్ గౌడ్, మామిండ్ల ముత్యాలు యాదవ్, బొక్క ప్రభాకర్ రెడ్డి బాధ్యత తీసుకొని గ్రామ పెద్దలు, దేవాలయ డైరెక్టర్లు, కుల సంఘాలు అన్ని పార్టీల నాయకులు ఐక్యతతో సమావేశమై తగిన ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, రాధాకృష్ణ ముదిరాజ్, సగ్గు అనిత, సంజీవరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, నర్సింగ్ రావు, ఈవో భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం

• దివ్యానగర్‌లో ప్రహరి గోడ కూల్చివేత




**ఘట్‌కేసర్ రూరల్, మెజార్ న్యూస్ (జనవరి 27) :** రోడ్ల ఆక్రమణలపై హైడ్రా అధికారులు కొరడా ఝుళిపించారు. ఘట్?కేసర్ సర్కిల్ కాచవాని సింగారం రెవెన్యూ పరిధిలోని దివ్యానగర్ సింగరేని కాలనీ, ఫేజ్ 5సిలో రోడ్డు విస్తీర్ణాన్ని ఆక్రమించి నిర్మించిన ప్రహరి గోడను మంగళవారం హైడ్రా అధికారులు కూల్చివేశారు. కాలనీలోని 40 అడుగుల రోడ్డుకు ఆనుకుని ఉన్న భూమి యజమాని హనుమంత్ రెడ్డి తన తోటను విస్తరించుకునే క్రమంలో సుమారు 11 అడుగుల మేర రోడ్డును ఆక్రమించి ప్రహరి గోడ నిర్మించారని స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టిన అధికారులు, రెండు జేసీబీలు మరియు పోలీసు సిబ్బంది సహాయంతో అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. రోడ్డు ఆక్రమణ తొలగింపుతో ఫేజ్ 5సి కాలనీ వాసులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా రహదారులను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## నేటి తరం విద్యార్థులకు కుటుంబ విలువలను నేర్పించాలి

**వృద్దుల పోషణ అంశం పై వ్యాస రచన పోటీలు.**
**పాల్గొన్న పీర్జాదిగూడ జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులు**



**మేడిపల్లి ,మేజర్ న్యూస్( జనవరి27):** నేటి తరం విద్యార్థులకు కుటుంబ విలువలను నేర్పించాలని తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్? మేడిపల్లి అధ్యక్షుడు చిరంజీవిరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం సెక్రటరీ సురేంద్ర మోహన్?రావు ఆధ్వర్యంలో వృద్ధుల పోషణ బాధ్యత ఎవరది అనే అంశంపై మేడిపల్లి,పీర్జాదిగూడ జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేసి మొదటి, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మేడిపల్లి హైస్కూల్ నుంచి భవాని,జానకి,కరుణ పీర్జాదిగూడ హైస్కూల్ నుంచి రాధిక,రమణి,జయ లకు బహుమతులను అందజేశారు.వృద్ధుల పట్ల బాధ్యత, కుటుంబ విలువలు విద్యార్థుల్లో పెంపొందించాలనే లక్ష్యంతో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్?మాస్టర్ హెచ్.ఎం.సత్యప్రసాద్, శ్రీనివాసరావు,టాస్క్ అడ్వైజర్ కాకి వెంకటరెడ్డి,టి. మహేందర్ విద్యార్థులను అభినందించారు.

# విద్యాభివృద్ధికి కార్పొరేట్ చేయూత అభినందనీయం

• డీసీసీ అధ్యక్షులు వజ్రేశ్ యాదవ్
• దేవరయాంజాల్ మండల పరిషత్

### పాఠశాలలో 60 టేబుల్స్ పంపిణీ

**శామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 27):** దేవరయాంజాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాజబొల్లారం మోనార్క్ ఎర్గో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో 60 టేబుల్స్‌ను విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్యాణి ఇటీవల పాఠశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులకు సరిపడా టేబుల్స్ లేవని వజ్రేశ్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన, దాతల సహకారంతో టేబుల్స్ ఏర్పాటు చేయాలని జిల్లా ఆర్టీఏ మెంబర్ భిమిడి జైపాల్ రెడ్డికి సూచించారు. దీంతో జిల్లా ఆర్టీఏ మెంబర్ భిమిడి జైపాల్ రెడ్డి, నాగిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో రాజబొల్లారం మోనార్క్ ఎర్గో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత కోటేశ్ జగనాధంను



సంప్రదించి పాఠశాలకు అవసరమైన 60 టేబుల్స్‌ను సమకూర్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్యాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వజ్రేశ్ యాదవ్, కోటేశ్ జగనాధంతో కలిసి విద్యార్థులకు టేబుల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ,.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా విద్యా నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సంస్థ అధినేత కోటేశ్ జగనాధం మాట్లాడుతూ విద్యే సమాజాభివృద్ధికి పునాదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు



అవసరమైన సదుపాయాలు కల్పించడం తమ సంస్థ సామాజిక బాధ్యతలో భాగమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నాయకులు కోటేశ్ జగనాధాన్ని శాలువతో ఘనంగా సత్కరించి, విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ కట్ట మీనా కుమారి, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ దర్మకర్తలు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం అవసరమైతే ప్రాణ త్యాగం చేస్తా

• ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్

### అబ్బసాని యాదగిరి యాదవ్

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి,27):** ఘట్‌కేసర్ రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణంపై ఎమ్మెల్యే మల్లారెడ్డి, అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నరకయాతన అనుభవిస్తున్న ప్రజలతో జాతీయ రహదారిని దిగ్బంధిస్తానని, అవసరమైతే ప్రాణ త్యాగానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఘట్?కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం ఘట్?కేసర్ లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అసంపూర్తి రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణంపై అబ్బసాని యాదగిరి యాదవ్ ప్రజలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బ్రిడ్జి నిర్మాణ 17 ఏళ్ల నరకయాతనను నిరసిస్తూ కుంభకర్ణ నిద్ర మానండి- అధికారులారా మేల్కొనండి అనే పేరుతో ఏర్పాటు చేసిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్య నీడన ఘట్‌కేసర్ పట్టణంలోని రైల్వే వంతెన నిర్మాణం 17 ఏళ్లకు పైగా సాగుతుందని, గుర్తొచ్చినప్పుడల్లా పనులు ప్రారంభించి వదిలేస్తున్నారని ఇక సహించేది లేదని ప్రజలను ఐక్యం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రైన



మల్లారెడ్డి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా నిర్లక్ష్యం వ్యవహరించి నాటకాలు ఆడుతున్నాడని, అధికారుల పట్టింపు లేనితనం, కాంట్రాక్టర్ జాప్యం తో పట్టణంలోని ప్రజలంతా ముఖ్యంగా బాలాజీ నగర్, ఈడబ్ల్యూఎస్ కాలనీ, కొండాపూర్, బోగారం వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజుల్లో బ్రిడ్జిపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోవాలని కాంట్రాక్టర్ ను తొలగించి కొత్త కాంట్రాక్టర్ తో నిర్మాణ పనులను పునః ప్రారంభించి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని, అవసరమైతే తాను ప్రాణ త్యాగానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జయచంద్ర, బబ్లు, బేతాళ నర్సింగరావు, మీసాల సుధాకర్, కేశవపట్నం అంజనేయులు పంతులు, సార శ్రీనివాస్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కార్యదర్శికి ఘన సన్మానం..



**పూడూర్ మేజర్ న్యూస్, (జనవరి 27):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ఎంపికైన మాణిక్యంను మన్నెగూడ సర్పంచ్ తమన్నా అజీమ్ పటేల్ శాలువా కులమాలతో ఘనంగా సన్మానించారు.మంగళవారం మండల పరిధిలోని మన్నెగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో,కార్యదర్శి మాణిక్యం ను సన్మానం చేశారు.ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు దక్కడం హర్షనీయమని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విధి నిర్వహణలో అలసత్వం లేకుండా సమయపాలన ప్రజా సంక్షేమం గ్రామ అభివృద్ధి కొరకు చురుకైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామ సమస్యలను పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.మునుముందు ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మాణిక్యం మాట్లాడుతూ..ఈ పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆనిత లక్ష్మయ్య,వార్డ్ నెంబర్లు అన్వర్,శెట్టి రాజ్ కుమార్, సల్మాన్,ఆరిఫ్,గ్రామ పెద్దలు సిరాజ్,అమీర్ ఖాన్,సైఫ్ ఖాన్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.